RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -144 పేజీలు - 04 వెల - 04/- బుధవారం 1 జులై 2026

# మారుమూల ప్రాంతాల్లోనూ నెట్‌వర్క్‌పై కనెక్టివిటీ చర్యలు



**ఏపీలో కనెక్టివిటీ కష్టాలకు చెక్.. సర్వీస్ ప్రొవైడర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**

**ఏపీలో సమాచార నెట్‌వర్క్‌పై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

**రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 2310 సెల్ టవర్ల ఏర్పాటుకు ప్రణాళిక**

**మొబైల్ వినియోగదారుల్లో డిజిటల్ అక్షరాస్యత పెంచాలని సూచన**

**కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా పూర్తి మొబైల్ కవరేజీకి నిర్ణయం**

**అమరావతి జూన్ 30, ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో సమాచార, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేసి, మారుమూల గ్రామాలకు సైతం కనెక్టివిటీ అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సమాచార నెట్‌వర్క్ విషయంలో ఏపీని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రంలోని కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌పై ఆయన ఉన్నతాధికారులు, వివిధ సర్వీస్ ప్రొవైడర్లతో అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. **మిగతాది 2లో...**

## వికసిత భారత్ లక్ష్య సాధనలో


# యువతదే కీలక పాత్ర

### మనం అభివృద్ధి చెందడమే కాదు.. -వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి

### గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**విశాఖపట్నం,జూన్ 30, ఆంధ్ర ప్రగతి**

వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో దేశ యువతదే కీలక పాత్ర అని... విద్య, సాధికారతే వారి ప్రధాన ఆయుధాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే మన గిరిజన సంస్కృతి, వారసత్వానికి పునరుజ్జీవం తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం నాడు విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. **మిగతాది 2లో...**




# జీతభత్యాల వివరాలు అందించండి..

**కేంద్ర శాఖలకు 8వ పే కమిషన్ డెడ్‌లైన్**

**8వ వేతన సంఘం ప్రక్రియలో కీలక ముందడుగు**

**ఉద్యోగుల జీతభత్యాల వ్యయ వివరాలను కోరిన కమిషన్**


**జూన్ 30 లోగా ఆన్‌లైన్‌లోనే డేటా సమర్పించాలని ఆదేశం**

**గత మూడేళ్ల ఆర్థిక సంవత్సరాల పూర్తి వివరాలు తప్పనిసరి**

**సిఫార్సుల రూపకల్పనలో ఈ సమాచారం అత్యంత కీలకం**

**ముంబయిజూన్ 30,ఆంధ్ర ప్రగతి**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించి 8వ వేతన సంఘంతన కార్యకలాపాలను కీలక దశకు చేర్చింది. ఉద్యోగుల జీతాలు, అలవెన్సులపై సిఫార్సులు చేసేందుకు ముందుగా.. ప్రభుత్వం ప్రస్తుతం ఎంత ఖర్చు చేస్తోందో స్పష్టమైన అంచనాకు రావాలని కమిషన్ భావిస్తోంది. ఇందులో భాగంగా అన్ని**మిగతాది 2లో...**



# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కల్యాణ్ భేటీ

### తూర్పు కనుమలలో పులుల సంరక్షణపై చర్చ

### రెండు ఆడపులులను ఇచ్చేందుకు సిఎం అంగీకారం



**ముంబయి,జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై నేతలు చర్చించారు. ముంబయిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకు**మిగతాది 2లో...**

# తెలంగాణలో సర్వర్లు డౌన్!

**భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి..**

**స్తంభించిన స్లాట్ బుకింగ్, చలాన్, ఈ-కేవైసీ సేవలు**

**కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు**

**మూడు నెలల్లో ఇది నాలుగోసారి**

**సర్వర్ల పునరుద్ధరణకు సాంకేతిక బృందం కసరత్తు**

**హైదరాబాద్,జూన్ 30, ఆంధ్ర ప్రగతి**

తెలంగాణ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయాయి. సాంకేతిక లోపాలతో ప్రధాన సర్వర్లు గత**మిగతాది 2లో...**




# సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

### సమగ్ర డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన

**హైదరాబాద్,జూన్ 30,ఆంధ్ర ప్రగతి**

ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రముఖ పారిశ్రామిక వేత్త, భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్ మర్యాద పూర్వకంగా కలిసారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విద్యలో తీసుకువస్తున్న సంస్కరణలను మిట్టల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి **2లో...**



# పదవి శాశ్వతం కాదు

### శిల్పకళావేదిక రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఎన్టీఆర్, ఇందిర లాంటి వారే ఓడారు**

**పదవి శాశ్వతం అని నేను కూడా భావించడం లేదు**

**ఇచ్చిన హామీ మేరకు మంచి పనులు చేయడమే నా లక్ష్యం**

**రాష్ట్రాన్ని అప్పుల బారి నుంచి గాడిన పెడుతున్నాం**

**రైతులను రుణమాఫీ, రైతు భరోసాతో ఆదుకుంటున్నాం**

**బకాసురుడు కెసిఆర్ చేసిన అప్పులు తీర్చలేక చస్తున్నాం**

**కెసిఆర్ హాయంలో జీతాలు కూడా సక్కగ ఇవ్వలేదు**

**కన్నకూతరు ఫోన్లు క ఊడా ట్యాప్ చేసిన ఘనుడు**

**మళ్ళీ వస్తే ఫోన్ ట్యాపింగ్ తప్ప మరేమీ ఉండదు**

**రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే ఛాన్స్ లేదు**




**హైదరాబాద్,జూన్ 30,ఆంధ్ర ప్రగతి**

పదవి ఎవరికీ శాశ్వతం కాదని, కేవలం ఇచ్చిన మాటే శాశ్వతంగా ఉంటుందని.. నాడు ఇందిరమ్మ, ఎన్టీఆర్ లాంటి మహానాయకులే ఓడిపోయారని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నాకు కూడా అంతేనని, పదవి శాశ్వతంగా ఉంటుందని నేను కూడా భావించడం లేదన్నారు. అయితే ఉన్నన్ని నాళ్లు మంచి పనులు చేసి, మంచివాడనిపించుకోవడమే ముఖ్యమని అన్నారు. నేను అబద్దాలు చెప్పను,**మిగతాది 2లో...**

# పవర్ హౌస్‌లా పంచాయతీరాజ్ వ్యవస్థ

### ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ కె. వెంకటకృష్ణ పదవీ విరమణ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతిజూన్ 30,ఆంధ్ర ప్రగతి**

'పంచాయతీరాజ్ వ్యవస్థ కేవలం పిటీషన్లు తీసుకొని వాటిని పైకి నెట్టేసే వ్యవస్థలా కాకుండా... ప్రజల కష్టాలు తీర్చే పవర్‌హౌస్ లా మారాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళికలు, విజన్ లేకపోవడం వల్లే గ్రామ పంచాయతీలు తమ పూర్తి సామర్థ్యాన్ని కోల్పోయి నిర్వీర్యమయ్యాయని, స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించడం, గ్రామ సభలను నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామీణ స్వపరిపాలన వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాలను సరిదిద్ది, ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలను మళ్లీ పూర్వవైభవానికి తీసుకురావడానికి గట్టి పట్టుదలతో పని చేస్తుందని స్పష్టం చేశారు. **మిగతాది 2లో...**



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పవర్ హౌస్‌లా పంచాయతీరాజ్ వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

గడిచిన రెండేళ్ల కాలంలో రూ.4200 కోట్ల నిధులను నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాలకు బదిలీ చేశామని తెలిపారు. మంగళవారం రాత్రి ప్రభుత్వ అదనపు కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి గారి ఓ.ఎస్.డి. శ్రీ కతారి వెంకటకృష్ణ గారి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "పాలనాపరంగా నాకు పెద్దగా అనుభవం లేకపోయినా, 2 లక్షల మంది ఉద్యోగులతో కూడిన పంచాయతీరాజ్ వ్యవస్థను ఇంత విజయవంతంగా నిర్వహించడానికి శ్రీ వెంకట కృష్ణ గారే కారణం. ఆయన దగ్గర ఒక విద్యార్థిలా మారి ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను. 36 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఆయనపై చిన్నపాటి మరక కూడా లేదు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. అలాంటి వ్యక్తి రిటైర్ అయిపోతున్నారని తెలియగానే భుజం కొట్టేసినట్లు అనిపించింది. అందుకే ఆయన సేవలు మరో మూడేళ్లు కొనసాగేలా చర్యలు తీసుకున్నాం.



లిఇటువంటి అధికారుల వల్లే వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుందిచిన్న సమస్యల కోసం కూడా ప్రజలు సీఎం, డిప్యూటీ సీఎంల దాకా రావాల్సి రావడం మన క్షేత్రస్థాయి పాలన వైఫల్యానికి నిదర్శనం. నెల్లూరు జిల్లా గజ్జలవారిపల్లి గ్రామంలో రోడ్డు లేక బురదలో ఇబ్బంది పడుతున్నామని చిన్నారులు సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి తెచ్చారు. ఆ సమస్య తెలిసిన వెంటనే రోడ్డు నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశాం. అయితే దీనిని నేను ఒక విజయంగా భావించడం లేదు. అంత చిన్న సమస్య కూడా స్థానికంగా పరిష్కారం కాకపోవడం మన ఫెయిల్యూర్ గా భావిస్తున్నాను. అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకుని, స్థానిక సమస్యలను గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించేలా మెకానిజంను బలోపేతం చేయాల'న్నారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య



సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

# జీతభత్యాల వివరాలు అందించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆన్‌లైన్ డేటా పోర్టల్‌లో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఈ సమాచారాన్ని అప్‌లోడ్ చేయడానికి జూన్ 30 తుది గడువుగా నిర్ణయించినట్లు 8వ పే కమిషన్ అప్‌డేట్స్‌ను పంచుకునే ఒక పోర్టల్ పేర్కొంది. ఈ ప్రక్రియలో వందలాది ప్రభుత్వ కార్యాలయాలు, భారీ ఆర్థిక డేటా ఇమిడి ఉన్నందున, అన్ని సంస్థలు గడువులోగా ఈ పని పూర్తి చేస్తాయా? లేదా? కమిషన్ మరింత సమయం ఇస్తుందా అనేది వేచి

సమాచారమంతా తప్పనిసరిగా తమ అధికారిక ఆన్‌లైన్ డేటా పోర్టల్ ద్వారానే సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది. ఆఫ్‌లైన్ పద్ధతిలో ఎలాంటి వివరాలను స్వీకరించబోమని స్పష్టం చేసింది. అంటే.. మంత్రిత్వ శాఖలు భౌతిక ఫైళ్లు, ఎక్సెల్ షీట్లు, ప్రింటెడ్ డాక్యుమెంట్లు లేదా ఈ-మెయిల్ ద్వారా సమాచారాన్ని పంపడానికి వీల్లేదు. కేవలం ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన డేటాను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. సిఫార్సుల రూపకల్పన కోసం ఒకే డిజిటల్ డేటాబేస్‌ను రూపొందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

నివేదికల ప్రకారం.. గత మూడు పూర్తి ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వ్యయ వివరాలను అందించాలని కమిషన్ కోరింది. 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలలో ఉద్యోగుల జీతభత్యాలపై అయిన ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. పే మ్యాట్రిక్స్ లెవల్ 1 నుంచి లెవల్ 18 వరకు అన్ని స్థాయిలలో జీతాలు, వివిధ రకాల అలవెన్సులపై ఎంత ఖర్చు చేశారో విడివిడిగా చూపించాలి.

కేవలం మూల వేతనం ( మాత్రమే కాకుండా ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి వ్యయ వివరాలను కమిషన్ కోరింది. ఇందులో బేసిక్ పే, మిలిటరీ సర్వీస్ పే, కరవు భత్యం (డీఏ), ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ), రవాణా భత్యం (టీపీటీఏ), రిస్క్ అండ్ హార్డ్‌షిప్ అలవెన్స్, రైల్వే ఉద్యోగులకు రన్నింగ్ స్టాఫ్ అలవెన్సులు, నాన్-ప్రాక్టీసింగ్ అలవెన్స్ (ఎన్‌పీఏ) వంటి అన్ని వివరాలు ఉండాలి. వీటికి తోడు ఉద్యోగులకు చెల్లించే ఇతర అలవెన్సుల వివరాలను కూడా పొందుపరచాలి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో అలవెన్సులపై అయిన మొత్తం ఖర్చును కూడా నివేదించాల్సి ఉంటుంది.

వేతన సంఘం తన సిఫార్సుల రూపకల్పనకు ముందు చేపట్టే అతి ముఖ్యమైన చర్యలలో ఈ డేటా సేకరణ ఒకటి. ప్రస్తుతం వివిధ పే లెవల్స్‌లో జీతభత్యాలపై ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో అధ్యయనం చేయడం ద్వారా, భవిష్యత్తులో చేసే సవరణల వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక ప్రభావాన్ని కమిషన్ కచ్చితంగా అంచనా వేయగలదు. సవరించిన పే స్కేల్స్, అలవెన్సులు, ప్రభుత్వ మొత్తం వ్యయం, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై పటిష్టమైన సిఫార్సులు చేయడానికి ఈ సమాచారం దోహదపడుతుంది. ఈ డేటా సేకరణ పూర్తయ్యాక, కమిషన్ గణాంకాలను విశ్లేషించి, నివేదిక రూపకల్పనలో తదుపరి దశకు వెళ్లే అవకాశం ఉంది.

# ఢిల్లీ కాంగ్రెస్ కు ఏటీఎంగా తెలంగాణ



కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పశ్చిమబెంగాల్‌లో ఎలా గెలిచారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. భాజపా కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచామని చెప్పాను. అక్కడ పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేశారు. అయినా, లెక్కచేయకుండా భాజపాని గెలిపించాలనే ఆలోచనతో వారు పనిచేశారు. సర్‌పై ప్రజలకు భాజపా కార్యకర్తలు అవగాహన కల్పించాలి. తెలంగాణలో సర్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. ఇక్కడి నుంచి ఢిల్లీకి డబ్బులు వెళ్తున్నాయి. ఢిల్లీ దర్బార్‌కు తెలంగాణ ఏటీఎంగా మార్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది.. కానీ, ఒక్కటికూడా పూర్తి చేయలేదు. కాంగ్రెస్.. అవినీతి, నేరాల తరహా పాలన చేస్తున్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయి. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని నితిన్ నబీన్ ఆరోపించారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ప్రభుత్వ పాఠశాలను పూర్తి గా ప్రక్షాళన చేస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐటీఐలను ఏటీసీ లుగా మారుస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేస్తున్నాం.. చందన్‌వెల్లి డేటా సెంటర్ ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. తెలంగాణలో మరింత పెద్ద సమగ్ర డేటా సెంటర్ మరియు ఎఐ మౌలిక సదుపాయాల క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచన చేశారు. హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ , ఎఐకార్యకలాపాలపైన దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ పెట్టుబడి అవకాశాలు, సమస్యలను పరిష్కరించడం కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేలా ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను నామినేట్ చేసి సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారతీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేస్తామని సునీల్ మిట్టల్ తెలిపారు. ఎయిర్ టెల్ కు రెండో హెడ్ క్వార్టర్ లా హైదరాబాద్ ను చూస్తున్నామని మిట్టల్ అన్నారు. డేటా సెంటర్ల కెపాసిటీని మరింత పెంచడానికి ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. ఫైబర్ కనెక్టివిటీ మరింత పెంచడంపైన ఆసక్తి చూపించిన సునీల్ మిట్టల్.

# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కల్యాణ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయన్నారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని.. ఈ సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తూర్పు కనుమలలో పులుల

సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఏపీలోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడపులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆంధప్రదేశ్‌కు రెండు ఆడపులులను ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

---------------

# తెలంగాణలో సర్వర్లు డౌన్!

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజులుగా పనిచేయడంలేదని తెలుస్తోంది. భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సర్వర్లు పనిచేయకపోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ-కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దీంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మారుమూల ప్రాంతాల్లోనూ నెట్‌వర్క్‌పై కనెక్టివిటీ చర్యలు

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మొబైల్ కవరేజి విషయంలో సర్వీస్ ప్రొవైడర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, భౌగోళికంగా కవరేజి లేని మారుమూల ప్రాంతాల్లోనూ సెల్ టవర్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30,694 సెల్ టవర్లు ఉండగా, అదనంగా మరో 2310 టవర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ, కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, అవసరమైన టవర్ల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి సర్వీస్ ప్రొవైడర్లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వీలైతే వంద రోజుల వ్యవధిలో ఈ టవర్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

కేవలం నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ వినియోగదారుల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించేందుకు కూడా సర్వీస్ ప్రొవైడర్లు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వాట్సప్ గవర్నెన్స్ 'మనమిత్ర', సంజీవని వంటి సేవలను ప్రజలు సమర్థంగా వినియోగించుకోవడానికి ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు డిజిటల్ అక్షరాస్యులైతే, మొబైల్ ఫోన్ ద్వారానే మరిన్ని ప్రభుత్వ సేవలను సులభంగా పొందగలరని వివరించారు. త్వరలో ఏఐ అగ్రానమిస్ట్, ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్ వంటి వినూత్న సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

కుప్పం నియోజకవర్గంలో పైలట్ ప్రాతిపదికన అన్ని ప్రాంతాలకూ పూర్తి మొబైల్ కవరేజీ అందిస్తున్నట్లు వెల్లడించారు. రాజధాని అమరావతిలో ఎక్కడా తవ్వకాలు జరపకుండా, ప్రతి ఇంటికీ ఫైబర్ ద్వారానే సమాచార నెట్‌వర్క్ అందించే ప్రణాళికను వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1,69,638 కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌తో పాటు 28.67 లక్షల బ్రాడ్ బ్యాండ్ కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సమావేశంలో తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీ, కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, టెలికమ్యూనికేషన్స్ విభాగం అధికారులు, బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్-ఐడియా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు

# పదవి శాశ్వతం కాదు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పింది చేసి తీరుతా. ప్రజలకు నచ్చకపోయినా ఉన్నది ఉన్నట్లే చెప్తాను అని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలది, రైతులది, ఆడబిడ్డలది అని భరోసా ఇచ్చారు. కేసీఆర్ లాంటి తప్పుడు పనులు తాను ఎప్పటికీ చేయనని చెప్తూ.. ఆ పశుపతిని (కేసీఆర్‌ను) నీ ఫార్మ్‌హౌస్‌లోనే బంధించాను, ఇక బయటకు రానిచ్చే ప్రసక్తే లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. శిల్పకళావేదిక వేదికగా జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకుల తీరును ఎండగడుతూ పదునైన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు బకాసురుడిని తీసుకెళ్లి ఫార్మ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన అన్నీ మీకే చేశాడని, మళ్లీ అధికారంలోకి రావాలని అంటున్నాడు. అసలు మనకేం చేశాడు? మళ్లీ ఎందుకు వస్తాడు అని సీఎం ప్రశ్నించారు. గత పదేళ్లలో అగ్రికల్చర్, హార్టికల్చర్‌లను పూర్తిగా పక్కనపెట్టేసి, రాష్ట్రంలో 'డ్రింకింగ్ కల్చర్' తీసుకువచ్చారని మండిపడ్డారు. బకాసు9రుడు చేసిన అప్పులను మేము తీరుస్తున్నామని అన్నారు. మళ్లోసారి కేసీఆర్ వస్తే భార్యాభర్తల మాటలను వినడం తప్ప చేసేదేమీ లేదన్నారు. కన్న బిడ్డ కవిత, అల్లుడు మాట్లాడుకున్న మాటలు విన్నారని ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ఘాటు విమర్శలు చేశారు.

30 నెలల్లో రైతు సంక్షేమం కోసం అనేక పనులు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 19 మంది ముఖ్యమంత్రులు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లు అప్పు చేశారని, 2014 నాడు రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లే అప్పు ఉందని సీఎం గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల 11 వేల కోట్ల అప్పు అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం ఏడు లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని సీఎం చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన టైంలో మిగులు బడ్జెట్ ఉండేదని, రాష్ట్రం కోలుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అప్పులు కాదు.. అందిన కాడ చేబదులు కేసీఆర్ తీసుకొచ్చారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ఉద్యోగులకు జీతాలు వాయిదాల్లో ఇచ్చారని బీఆర్ఎస్ పాలనను సీఎం రేవంత్ దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రంలో జీతాలు ఇవ్వలేని స్థితికి కేసీఆర్ తీసుకెళ్లారని సీఎం రేవంత్ విమర్శించారు. కాంట్రాక్టర్లు, సర్పంచులకు బకాయిలను కేసీఆర్ ఇవ్వలేదని, కేసీఆర్ సర్కార్ వల్లే మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని సీఎం ఆరోపించారు. బకాయిలు బకాసురుడు పెడితే.. కట్టే పాపం తనపై పడిందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. స్కూల్లోని పిల్లలకు మిడ్ డే మీల్స్ పెట్టేవాళ్లకు బకాయిలు పెట్టారని.. బీఆర్ఎస్ సర్కార్ అప్పులే కాదు.. తప్పులు కూడా చేసిందని సీఎం విమర్శించారు. దేశంలో ఎక్కడికి పోయినా ఇజ్జత్ పోయేలా కేసీఆర్ చేశారని, చంద్రశేఖర్ దెబ్బకు రాష్ట్రంలోని ప్రజలంతా బికారులయ్యామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తవ్వుతున్న కొద్దీ.. గుట్టల కొద్దీ అప్పులు బయటపడ్డాయని.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇదే వేదికపై నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై కూడా రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోదీ, ఆ ఉద్యోగాలు ఎవరికిచ్చారని నిలదీశారు. ఇక్కడ ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయని, వారు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. 'అక్కడ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కాబట్టి మీ పప్పులు ఉడికాయి. బెంగాల్‌లో గెలవడానికి మీకు 15 ఏళ్లు పట్టింది. కానీ ఇక్కడికి మీరా వచ్చేది? ఇక్కడ మావాళ్లు ఉన్నారు, దంచి కొడతారు' అంటూ తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై చేస్తున్న వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. 'దిగిపోవడానికి ఇది నీ అయ్యా జాగీరా? మేము మీకేం బానిసలం కాదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు రైతులను వరి వేసుకుంటే ఉరే అన్న కేసీఆర్, ఆయన మాత్రం ఫార్మ్‌హౌస్‌లో వడ్లు పండించి ఏకంగా 4200 క్వింటాళ్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలినా.. ఇవాళ వరిసాగులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. బోరు కింద పంటలు పండినా కాళేశ్వరం మహిమ అంటూ ప్రజలను మోసం చేశారని చెప్పారు. కేసీఆర్ ఒక్కసారైనా రైతు రుణమాఫీని పూర్తి చేశారా? దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా? ప్రజలకు ఏం చేశారని కేసీఆర్ మళ్లీ రావాలని అనుకుంటారు? పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? ఊరూరికి బెల్ట్ షాప్ తెచ్చి తాగుడు కల్చర్ నేర్పించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే చేసేదేమీ ఉండదు. వరి వేస్తే ఉరే అని బెదిరించి రైతుల పంటను కొనలేదు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ అన్నారు..

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 1 జులై 2026

## ప్రారంభమైన జిల్లాస్థాయి రాపిడ్, బ్లిట్జ్ చెస్ పోటీలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూన్ 30:** నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రాపిడ్, బ్లిట్జ్ చెస్ పోటీలు ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా చెస్ సంగం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, దీని ప్రగతి రెడ్డి, వైద్యులు డాక్టర్ రఘునాథ రెడ్డి అతిథులుగా పాల్గొని పోటీలు ప్రారంభించారు. ఇప్పటిలో విజేతలుగా నిలిచిన వారు నంద్యాల జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం పోటీలు జిల్లాలో తరచూ నిర్వహించడం ద్వారా జిల్లాలో చదరంగం ప్రాచుర్యం బాగా పెరిగిందని నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వాహకులను అభినందించారు. వచ్చే నెల 18, 19వ తేదీలలో రామకృష్ణ పిజి కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సీనియర్ చెస్ చాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని ప్రకటించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు, శిక్షకులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ నబీ సేవలు ప్రశంసనీయం.

**..సమాచార శాఖ ఉప సంచాలకులు కె. జయమ్మ.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు టౌన్ , జూన్ 30:** ప్రభుత్వ సేవలో నిబద్ధత, క్రమశిక్షణ, నిజాయితీతో నాలుగు దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించిన రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ నబీ సేవలు సమాచార ప్రశంసనీయమని సమాచార శాఖ ఉప సంచాలకులు కె. జయమ్మ పేర్కొన్నారు.

బుధవారం సాయంత్రం కర్నూలులోని సమాచార శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో పదవీ విరమణ పొందిన రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ నబీకి శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు కె. జయమ్మతో పాటు శాఖ అధికారులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగిగా సుమారు 40 సంవత్సరాల పాటు అబ్దుల్ నబీ ఎంతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని కొనియాడారు. ఉద్యోగ జీవితమంతా బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని అన్నారు. అప్పగించిన ప్రతి పనిని సమయపాలనతో పూర్తి చేస్తూ అధికారుల విశ్వాసాన్ని, సహోద్యోగుల అభిమానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగం అనేది కేవలం విధుల నిర్వహణ మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం అని అబ్దుల్ నబీ తన సేవల ద్వారా నిరూపించారని తెలిపారు. తన మృదుస్వభావం, వినయం, సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలగడం వంటి సద్గుణాలతో అందరి మన్ననలు పొందారని అన్నారు. కొత్తగా చేరిన సిబ్బందికి మార్గనిర్దేశనం చేస్తూ, కార్యాలయ పనుల్లో సహకరిస్తూ ఆదర్శ ఉద్యోగిగా నిలిచారని కొనియాడారు. పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమైన ఘట్టమని, అయితే సేవల ద్వారా సంపాదించిన గౌరవం, మంచి పేరు శాశ్వతంగా నిలిచిపోతాయని ఉప సంచాలకులు పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం అబ్దుల్ నబీ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. అనంతరం శాఖ అధికారులు, సిబ్బంది ఒక్కొక్కరుగా అబ్దుల్ నభిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయన భావి జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దివాకర్ రావు, డివిజనల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సందీప్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఫర్జానా, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదు.

**..ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి. -జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు టౌన్, జూన్ 30:** ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న ఈవిఎమ్ గోడౌన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈవిఎమ్ గోడౌన్ ను పరిశీలిస్తూ ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలన్నారు. ఈవిఎం లకు సంబంధించిన భద్రత ఏర్పాట్లు, సీసీ టీవీ పర్యవేక్షణ, ఎంట్రీ ఎగ్జిట్ రిజిస్టర్ నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. అదే విధంగా జిల్లాలో జరుగుతున్నటువంటి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమశీ పురోగతి గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.
కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరిశీటెండెంట్ మురళి, తెలుగుదేశం పార్టీ లీగల్ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్, టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణుడు, బిజెపి పార్టీ తరపున సాయి ప్రదీప్, వైఎస్ఆర్సిపి పార్టీ తరపున సములు, తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాషా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 30:**
నంద్యాల జిల్లా నూతన అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్. ఖాదర్ భాషా మంగళవారం నాడు నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అడిషనల్ ఎస్పీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి పూల మొక్కను ఇచ్చారు. అనంతరం మంత్రి ఫరూక్ అడిషనల్ ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో మరియు పరిపాలనాపరమైన అంశాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని మంత్రి ఫరూక్ తెలిపారు.

## కడప స్టీల్ ప్లాంట్ ను రాయలసీమకు అంకితం చేసిన ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు.

**..నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 30:**
కడప స్టీల్ ప్లాంట్ ను రాయలసీమకు అంకితం చేసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం అన్నారు. రాయలసీమ బిడ్డను అని చెప్పుకునే వైసీపీ నేత జగన్ రాయలసీమ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు.. కడపకు స్టీల్ ప్లాంట్ తీసుకొస్తా, ఉద్యోగాలు కల్పిస్తా అంటూ వై ఎస్ జగన్ రాయలసీమ ప్రాంత ప్రజలను మోసం చేశాడని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధ్వజమెత్తారు. అయితే తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి నుంచి ప్రజలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందనీ. కడప స్టీల్ ప్లాంట్ రాయలసీమ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆమె అన్నారు.

# విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారులకు ఘన సన్మానం.

**..పదవి విరమణ పొందిన 13 మంది పోలీసు అధికారులను శాలువా, జ్ఞాపికతో సత్కరించిన.**

**..కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా క్రైమ్ జూన్ 30:**
కర్నూలు జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం నిజాయితీతో, అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో మంగళవారం కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్ గారు లు ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన 13 మంది పోలీసు అధికారులను శాలువా పూలమాలతో సన్మానించి , జ్ఞాపికను అందజేసి వారి సేవలను కొనియాడారు.
వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ...
పోలీసు శాఖతో తమ అనుబంధం ఎల్లప్పుడూ కొనసాగుతుందని, పదవీ విరమణ తర్వాత కూడా ఏవైనా సమస్యలు ఎదురైతే ఎలాంటి సంకోచం లేకుండా నేరుగా జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు.
పదవీ విరమణ పొందిన అధికారులు/సిబ్బంది వివరాలు:

1)ఎస్ఐ రమణరావు పీసీఆర్, కర్నూలు
2)ఎస్ఐ ఎర్రన్న ఎమ్మిగనూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్.
3)ఎస్ఐ ఖాదర్ వలి - పీసీఆర్, కర్నూలు.
4)ఎస్ఐ అంజినప్ప కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ .
5) ఎస్ఐ కె. గోపాల్ పీసీఆర్, ఆదోని.
6) ఎస్ఐ కరీం బాషా కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్.
7) ఏఎస్ఐ సోమశేఖర్ కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్.
8) ఏఎస్ఐ యు . ఎం. శ్రీనివాసులు ఎమ్మిగనూరు టౌన్ పోలీస్ స్టేషన్.
9) ఏఎస్ఐ ఎం. శ్రీనివాసులు ఓర్వకల్లు పోలీస్ స్టేషన్
10) డబ్ల్యుఏఎస్ఐ దేవకృపమ్మ కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్.
11) ఏఎస్ఐ జి. శ్రీనివాసులు ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్.
12) ఏఆర్ఎస్ఐ యేసురత్నం డీఏఆర్, కర్నూలు
13) హెడ్ కానిస్టేబుల్ హనుమంతు ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్.

ఈ కార్యక్రమంలో ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణ మోహన్ గారు, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ఎస్సైలు,ఎఎస్సై మరియు పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.

**..విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. -.జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**

**..తహశీల్దార్లు బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్య సాధనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు, జూన్ 30:**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి నిర్దేశించిన గడువులోపు ఓటరు జాబితా డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అంశం పై కలెక్టర్ ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా పురోగతిపై సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ..పనితీరు తక్కువగా ఉన్న బీఎల్ఓలను ప్రత్యేకంగా గుర్తించి, మెరుగైన పనితీరు కనబరుస్తున్న బీఎల్ఓల అనుభవాలను వెనుకబడిన బీఎల్ఓలతో పంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా వారు సమర్థవంతంగా పనిచేసే అవకాశాలు మెరుగుపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల విధుల నిర్వహణ చట్టబద్ధమైన బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం1951 ప్రకారం ఎన్నికల విధులను నిర్వర్తించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. రోజుకు 6 నుంచి 7 గంటలు క్షేత్రస్థాయిలో పనిచేస్తే నిర్దేశిత లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రోజుకు కనీసం 10 శాతం చొప్పున పనిని పూర్తి చేయాలని, అలా చేస్తే మిగిలిన పనులను నిర్ణీత గడువులో పూర్తిచేయడం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. బిఎల్ఓ లు ఖచ్చితంగా ఇంటింటికీ వెళ్లాలని, అలా కాకుండా సచివాలయాలకు ప్రజలను పిలిపించకూడదన్నారు.
కొన్ని మండలాల్లో బీఎల్ఓల పనితీరుపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కల్లూరు మండలంలో పలువురు బీఎల్ఓలు పనులు ప్రారంభించకపోవడం, కొందరు రోజంతా ఒకటి లేదా రెండు నమోదులు మాత్రమే చేయడం వంటి అంశాలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాల సాధనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన బిఎల్ఓ ల పై చర్యలకు ఫైళ్ళను పంపించాలని, అవసరమైతే సంబంధిత చట్టాల ప్రకారం శిక్షలు, జరిమానాల విధింపునకు చర్యలు ప్రారంభించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలూరు, గూడూరు, ఆస్పరి లాంటి మండలాలు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పురోగతి బాగా తీసుకొని వస్తున్నారని, ఆదోని అర్బన్, మంత్రాలయం, కర్నూలు అర్బన్, కల్లూరు, హోళగుంద మండలాలో మాత్రం పురోగతి చాలా వెనుకబడి ఉందని పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
రేపు పెన్షన్ పంపిణీ సందర్భంగా ఎంపీడీఓలు తమ పరిధిలోని పింఛన్ లబ్ధిదారులకు ముందస్తుగా సమాచారం అందించి, కొత్త ఫోటో, ఎన్యూమరేషన్ ఫారం పూర్తిగా నింపి తీసుకురావాలని సూచించాలన్నారు. జనన సంవత్సరాన్ని బట్టి అవసరమైన పత్రాలను కూడా తప్పనిసరిగా సమర్పించేలా అవగాహన కల్పించాలన్నారు. 1987కు ముందు జన్మించిన వారు తమ గుర్తింపు పత్రం సమర్పిస్తే సరిపోతుందని, 1987 నుంచి 2004 మధ్య జన్మించిన వారు తమ గుర్తింపు పత్రంతో పాటు తల్లి లేదా తండ్రిలో ఎవరో ఒకరి గుర్తింపు పత్రాన్ని సమర్పించాలన్నారు. 2004 తర్వాత జన్మించిన వారు తమ గుర్తింపు పత్రంతో పాటు తల్లిదండ్రులిద్దరి గుర్తింపు పత్రాలు, తాజా ఫోటో, పూర్తిగా నింపిన ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఏఈఆర్ఓలు రేషన్ దుకాణాల వద్ద బీఎల్ఓలను అందుబాటులో ఉంచి ప్రజలకు అవసరమైన సహాయం అందించాలన్నారు. పింఛన్, రేషన్ వంటి సేవల కోసం వచ్చే ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని అర్హులైన ప్రతి ఓటరుని కవర్ చేయాలని, వలస వెళ్లిన వారి వివరాలను కూడా బంధువులు లేదా కుటుంబ సభ్యుల ద్వారా సేకరించి, అవసరమైతే ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా తాజా ఫోటో, అవసరమైన పత్రాలు, ఎన్యూమరేషన్ ఫారం పొందాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
అంతకుముందు జాయింట్ కలెక్టర్ పురోగతిపై సమీక్షించారు.
టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ రమణారెడ్డి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాయనగా ప్రజల్లో మంచి పేరు సాధించిన..
# ఎస్సై నజీర్ హుస్సేన్ పదవి విరమణ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూన్ 30:** పోలీస్ అంటే ఇలా ఉండాలి అనే విధంగా ఎస్ఐ నజీర్ హుస్సేన్ విధులు నిర్వహించారు.నంద్యాలలో పలు పోలీస్ స్టేషన్లో పనిచేసి, ఫ్రెండ్లీ పోలీస్ అంటేనే అర్థం వచ్చేలా విధులు నిర్వహించారు. పోలీస్ అంటే ఇలా ఉంటారా అనే విధంగా ఎస్సై నజీర్ హుస్సేన్ విధులు నిర్వహించారు. ఎలాంటి మచ్చ లేకుండా నిజాయితీతో పనిచేసి ప్రజలతోనూ పోలీస్ ఉన్నతాధికారుతో సౌమ్యునిగా మంచి మనిషిగా పేరు తెచ్చుకున్నారు. తాను పోలీస్ శాఖలో 09/12/1983న కర్నూలు ఏఆర్ లో నియామకం జరిగింది (1990 వరకు)విధులు నిర్వహించారు.ఆ తర్వాత 1990లో సివిల్ పోలీసు విభాగంలోకి జూపాడు బంగ్లా పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లడం జరిగింది. 1993 నుండి 1996 వరకు పగిడ్యాల పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహించారు 1996 నుండి 2001 వరకు కోలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ 2001 నుండి 2004 వరకు నంద్యాల 2-టౌన్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహించి పోలీస్ అంటేనే ఇలా ఉండాలి అనే విధంగా పనిచేశారు అక్కడి నుండి బదిలీపై వెళ్లి 2004 నుండి 2005 వరకు ఉలిందకొండ పోలీస్ స్టేషన్ 2005 నుండి 2010 వరకు పాణ్యం పోలీస్ స్టేషన్ విధులు



నిర్వహించారు అనంతరం 2010లో హెడ్ కానిస్టేబుల్ (హెచ్ సి)గా పదోన్నతి పొంది నంద్యాల 1-టౌన్ పోలీస్ స్టేషన్‌లో (2013 వరకు) పనిచేశారు 2013లో ఏఎస్ఐగా పదోన్నతి పొంది నంద్యాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో (2019 వరకు)పనిచేశారు ఆ తర్వాత సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా పదోన్నతి పొంది వైయస్సార్ కడప జిల్లాలోని రాజంపేట అర్బన్ పోలీస్ స్టేషన్ లో 2020 వరకు పనిచేశారు వైయస్సార్ కడప జిల్లా నుండి అప్పటి కర్నూలు జిల్లాకు బదిలీపై వచ్చి నంద్యాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వహించారు 2021 లో నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై వెళ్లారు 2021 నుండి 2024 వరకు పోలీస్ ఉన్నతాధికారులు మెచ్చేలా విధులు నిర్వహించారు అనంతరం సాధారణ ఎన్నికల విధుల్లో భాగంగా వైయస్సార్ కడప జిల్లాకు (06/02/2024 నుండి 27/08/2024 వరకు)బదిలీ పై విధులు నిర్వహించారు ఆ తర్వాత నంద్యాల జిల్లాకు బదిలీపై వచ్చి నంద్యాల జజూ పోలీస్ స్టేషన్‌లో నియామకం, అనంతరం నంద్యాల తాలూకా అర్బన్ పోలీస్ స్టేషన్ కు అటాచ్ చేయబడ్డారు అప్పటినుండి (01/09/2024 నుండి ప్రస్తుతం 2026 వరకు) ప్రస్తుతం పదవి విరమణ కాలం వరకు విధులు నిర్వహించి ప్రజల్లో ఉత్తమ పోలీస్ గా పేరు తెచ్చుకున్న పెద్దాయనగా పేరు తెచ్చుకున్న నజీర్ అహ్మద్ ఎస్ఐగా పదవి విరమణ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సేవలు అభినందనీయం.

### ..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు, జూన్ 30:** జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ చేసిన సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో పదవి విరమణ పొందిన జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ ను కలెక్టర్ ఘనంగా పూలమాలలు, శాలువా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తన సర్వీస్ కాలంలో అత్యంత నిబద్ధతతో, పారదర్శకంగా విధులు నిర్వహించారన్నారు. భావి జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగంలో సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు విశేష సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందడం ఒక మైలురాయి లాంటిదన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి , సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అసదుల్లా హుస్సేన్ పదవీ విరమణ సభ.

### ..ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 30:**నంద్యాలలోని కాదరాబాద్ నర్సింగరావు స్మారక పురపాలక ఉన్నత పాఠశాల (పెద్ద మున్సిపల్ హైస్కూల్) ప్రాంగణంలో జూన్ 30 మంగళవారం నాడు ప్రధానోపాధ్యాయులు జనాబ్ సయ్యద్ అసదుల్లా హుస్సేన్ పదవీ విరమణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ పూర్వ విద్యార్థి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జనాబ్ సయ్యద్ అసదుల్లా హుస్సేన్ సుదీర్ఘకాలం పాటు ఎంతో అంకితభావంతో, నిష్కల్మషమైన సేవలందించారని అన్నారు . విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉర్దూ డిఐ అస్మద్దీన్ , పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, మరియు అనేక మంది విద్యార్థులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని రిటైర్ అవుతున్న ప్రధానోపాధ్యాయులకు వీడ్కోలు పలికారు.

# ఎస్సీ, ఎస్టీ బాధితులకు తక్షణ న్యాయం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 30:** ఎస్సీ, ఎస్టీ బాధిత కేసులలో సంబంధీకులకు తక్షణ న్యాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాష స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ తో పాటు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, నంద్యాల మరియు డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, డివియంసి కమిటీ సభ్యులు బాల నాగన్న, కాశన్న, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, , మురళి తదితరులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాష మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో అధికార యంత్రాంగం బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల పురోగతిపై వివరాలు తెలియజేస్తూ, ఏప్రిల్ 2022 నుంచి ఫిబ్రవరి 2026 వరకు మొత్తం 387 మంది నిందితులపై ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని తెలిపారు. ఈ కాలంలో 682 మంది బాధితులకు రూ. 9.2 కోట్ల పరిహారం అందించినట్లు చెప్పారు. అలాగే మార్చి 2026 నుండి జూన్ 2026 వరకు నమోదైన 13 కేసుల్లో 24 మంది బాధితులకు రూ. 34.75 లక్షలు ఆర్థిక సాయంగా పంపిణీ చేసినట్లు వివరించారు. సఫాయి కర్మచారుల సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సఫాయి కర్మాచారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు సూచించారు. సఫాయి కర్మచారుల స్కీముల కొరకు బ్యాంకర్స్ తో సమావేశాలు ఏర్పాటు చేయాలని మెంబర్స్ కోరారు.

## సీనియర్ పాత్రికేయుడు శ్రీనివాసులు అకాల మృతి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 30:** నంద్యాల జిల్లా కేంద్రంలో ఎలక్ట్రానిక్ మీడియా రంగానికి చెందిన సీనియర్ లోకల్ కేబుల్ రిపోర్టర్, అందరికీ ఆప్తుడైన కట్టెల శ్రీనివాసులు (46) తీవ్ర అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. గత నాలుగు రోజులుగా నంద్యాలలోని ఆసుపత్రిలో శాయశక్తులా వైద్యం అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. 46 ఏళ్ల చిన్న వయసులోనే ఆయన ఆరోగ్యం విషమించి కన్నుమూయడం కుటుంబ సభ్యులను, తోటి జర్నలిస్టులను తీవ్ర శోకసముద్రంలో ముంచెత్తింది. ఆయన ఆరోగ్యం కుదుటపడాలని నంద్యాలలోని విలేఖరులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు ఆరాటపడినప్పటికి ఆయన ప్రాణాలు దక్కకపోవడం మీడియా రంగాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. జర్నలిజం విలువలను కాపాడుతూ, నిబద్ధతతో వార్తలను ప్రజలకు చేరవేసిన శ్రీను అన్న మరణం నంద్యాల మీడియా రంగానికి తీరని విషాదాన్ని మిగిల్చింది.కట్టెల శ్రీనివాసులు అకాల మృతి పట్ల సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగా నాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, విలువలతో కూడిన జర్నలిజం చేసిన నిజాయితీ గల పాత్రికేయుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి శోకతప్త కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.

# నంద్యాల రైతు నగర్లో..
# దొంగలు బాబోయ్ దొంగలు..!


-రైతునగర్ శ్రీసాయినగర్ వెంచర్‌లో అర్ధరాత్రి కంగారూ.

-గ్యాంగ్ హల్‌చల్..

తాళం వేసిన ఇంట్లో చొరబడి బీభత్సం.

-సీసీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాలు.

-భయాందోళనలో కాలనీవాసులు !




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్, జూన్ 30:** నంద్యాల పట్టణంలోని రైతునగర్ సమీపంలోని శ్రీసాయినగర్ వెంచర్‌లో సోమవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. తెల్లవారుజామున సుమారు రెండు గంటల ప్రాంతంలో ఐదుగురు సభ్యులతో కూడిన ఒక ముఠా ముఖాలకు ముసుగులు ధరించి ప్రధాన ద్వారం గుండా కాలనీలోకి ప్రవేశించింది. ఆపై కాలనీ వీధుల్లో దాదాపు అరగంట పాటు యథేచ్ఛగా సంచరిస్తూ అనుకూలమైన ఇల్లు కోసం వేట సాగించింది. ఈ క్రమంలోనే ఒక వీధిలో తాళం వేసి ఉన్న ఓ ఇంటిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు, ప్రధాన తలుపులను బద్దలు కొట్టి లోపలికి చొరబడ్డారు. ఇంట్లోకి ప్రవేశించిన దొంగల ముఠా గదులన్నింటినీ జల్లెడ పట్టినట్లు సమాచారం. అల్మారాల్లో ఉన్న బట్టలను, వస్తువులను కిందపడేసి విలువైన సొత్తు కోసం క్షుణ్ణంగా శోధించినట్లు సమాచారం. అయితే ఆ ఇంటి యజమాని వస్తే కానీ ఆ ఇంట్లో ఏం పోయాయో తెలియాల్సి ఉంది. దుండగుల కదలికలన్నీ కాలనీలోని ఓ ఇంటికి ఉన్న సీసీ కెమెరాలో స్పష్టంగా రికార్డయ్యాయి.ఈ సంఘటనతో శ్రీసాయినగర్ వెంచర్ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అర్ధరాత్రి వేళ ముసుగు దొంగలు కాలనీలో పగటిపూటలా తిరగడం స్థానికులను తీవ్రంగా కలవరపెడుతోంది. కాలనీవాసులంతా రాత్రి సమయాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లకు సురక్షితమైన తాళాలు వేసుకోవాలని స్థానిక పెద్దలు కోరుతున్నారు. కాగా, ఈ దృశ్యాల ఆధారంగా పోలీసులు వెంటనే స్పందించి, కాలనీలో రాత్రి పూట గస్తీని ముమ్మరం చేయాలని, ఆ ముసుగు దొంగలను వీలైనంత త్వరగా పట్టుకుని తమకు రక్షణ కల్పించాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 30:** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ముగ్గురికి 5 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య



కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ముగ్గురికి వచ్చిన 5 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మంగళగిరిలో క్రికెట్ సంబరం...

### ఏపీఎల్ 2026 ఫైనల్ కు హాజరైన నారా లోకేశ్

**మంగళగిరిజూన్ 30,ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఏపీఎల్ (ఆంధ్రా ప్రీమియర్ లీగ్) 2026 ఫైనల్ మ్యాచ్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఈ హోరాహోరీ పోరుకు వేదికైంది. భీమవరం బుల్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్లు టైటిల్ కోసం తలపడ్డాయి. ఈ ఫైనల్ పోరుకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు.స్టేడియంలోని



ఉత్సాహభరిత వాతావరణాన్ని చూసి ఆయన తన ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. స్టేడియంలో తాను కూర్చున్న ఫొటోలను షేర్ చేస్తూ.. "ప్రేక్షకులు.. క్రికెట్.. ఇక్కడి వాతావరణం.. అత్యుత్తమంగా ఉన్న మంగళగిరిలో నేను" అంటూ ట్వీట్ చేశారు. లోకేశ్ రాకతో ఫైనల్ మ్యాచ్‌కు మరింత శోభ చేకూరింది.క్రికెట్ అభిమానుల కేరింతలు, హోరాహోరీగా సాగిన మ్యాచ్‌తో మంగళగిరి స్టేడియంలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర నలుమూలల నుంచి క్రీడాభిమానులు ఈ ఫైనల్ పోరును వీక్షించేందుకు తరలివచ్చారు.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002 AND PUBLISHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

# నంద్యాల జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం.

**..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల: జూన్ 30:
నంద్యాల జిల్లా కేంద్రంలోని "వందేమాతరం సమావేశ మందిరం"లో బాలల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలుపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్/ వేటకూరి సూర్యనారాయణ రాజు తో పాటు కమిషన్ సభ్యులు చల్ల మధుసూదన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, , ఐసీడీఎస్, పోలీస్, లేబర్, ఎడ్యుకేషన్ తదితర శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు.. బాలలపై జరిగే అన్యాయాలు, పోక్సో కేసులు, జేజే యాక్ట్ కేసులకు సంబంధించి పోలీస్, ఐసీడీఎస్, లేబర్, ఎడ్యుకేషన్ శాఖల వద్ద ఉన్న సమాచారంలో వ్యత్యాసాలు ఉండకుండా చూసుకోవాలన్నారు.. కేసు నమోదైన 60 రోజుల్లో చార్జ్‌షీట్ ఫైల్ అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి..గ్రామ, వార్డు స్థాయి కమిటీల బలోపేతం కావాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 0 నుండి 18 సంవత్సరాల పిల్లల కోసం ప్రవేశపెట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో అందరికి చేరాలన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డులో "బాలల రక్షణ కమిటీలను" క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. బాల్య వివాహాలు, డ్రాపౌట్ల నివారణ కొరకు గ్రామ స్థాయి కమిటీలు నిరంతరం నిఘా ఉంచి, బాల్య వివాహాలను అరికట్టాలి. బడి మానేసిన పిల్లలను గుర్తించి, వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా స్థానిక పరిపాలనా వ్యవస్థ బాధ్యత తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. బాలల స్నేహపూర్వక జిల్లాగా నంద్యాల జిల్లాను రాష్ట్రంలోనే "చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లా"గా మార్చడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, పిల్లలను దేవుడితో సమానంగా భావించి కేవలం ఉద్యోగ బాధ్యతగానే కాకుండా సామాజిక దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి 3 నెలలకు ఒకసారి సమీక్షలు నిర్వహించాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అధికారులతో క్షేత్రస్థాయి సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రగతిని పర్యవేక్షిస్తామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పై స్థాయిలో జరిగే సైద్ధాంతిక చర్చలకు, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే వాస్తవ పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు..బాల్య వివాహాల నిర్మూలన సమాచారం రాగానే ఉదయం సమయంలో ఒక బాల్య వివాహాన్ని ఆపినప్పటికీ, కొన్నిసార్లు కుటుంబ సభ్యులు అధికారులను తప్పుదోవ పట్టించి, రాత్రి (10:30 లేదా 11:00 గంటల సమయంలో) జిల్లా దాటి వెళ్లి రహస్యంగా వివాహలు జరిపిస్తున్నట్లు తెలిపారు..ఇటువంటి ఉల్లంఘనలపై శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, అవసరమైతే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని ప్రజలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశామని కలెక్టర్ వివరించారు..బాలికకు వివాహం జరగాలంటే కచ్చితంగా 18 ఏళ్లు నిండి ఉండాలనే నిబంధనను శాఖ కఠినంగా అమలు చేస్తోందన్నారు. విద్యా సాధికారతతో బాలికలు కనీసం డిగ్రీ అర్హత సాధించేలా, చిన్న వయస్సు నుండే వారికి తగిన అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

# నంద్యాల జిల్లా బీజేపీ పార్టీ ఇంచార్జిగా పిడి పార్థసారథి. కో-ఇంచార్జిగా కాశీ విశ్వనాథ్.

**-నూతన ఇంచార్జీలకు అభినందనలు తెలిపిన జిల్లా బీజేపీ అధ్యక్షుడు 'అభిరుచి మధు'**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 30:** బీజేపీ రాష్ట్ర పార్టీ జిల్లాల ఇంచార్జీల నియామకంలో భాగంగా నంద్యాల జిల్లాకు ఇంచార్జీ, కో-ఇంచార్జీలను అధిష్టానం ప్రకటించింది. నంద్యాల జిల్లా పార్టీ ఇంచార్జిగా పిడి పార్ధసారథిని, కో-ఇంచార్జిగా ఏ. కాశీ విశ్వనాథ్ ను నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాల పట్ల జిల్లా పార్టీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**పార్టీ బలోపేతానికి నూతన శక్తి:అభిరుచి మధు**

నూతనంగా నియమితులైన జిల్లా ఇంచార్జి పిడి పార్థసారథి, కో-ఇంచార్జి కాశీ విశ్వనాథ్ కి జిల్లా పార్టీ తరపున నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ..నూతన ఇంచార్జీల సమర్థవంతమైన నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లేందుకు, కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపేందుకు వీరి నియామకం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

అధిష్టానం నమ్మకాన్ని నిలబెడుతూ, జిల్లాలోని నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయబావుటా ఎగురవేయడానికి నూతన ఇంచార్జీలు కృషి చేస్తారని పేర్కొంటూ, జిల్లా కమిటీ తరపున వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని అభిరుచి మధు తెలిపారు.

# రాష్ట్రస్థాయి పుట్ బాల్ పోటీలకు గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 30:**
గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పుట్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ఎస్ పిజి క్రీడామైదానంలో సబ్ జూనియర్ విభాగంలో బాల బాలికలకు రాష్ట్రస్థాయిలో పుట్ బాల్ ఎంపిక పోటీలను నిర్వహించారని చెప్పారు. ఈ పోటీల్లో గురురాజా ఇంటర్నేషనల్ పాఠశాలకు చెందిన బాల బాలికల సబ్ జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని వివరించారు. నంద్యాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్బాల్ పోటీలకు బాలికలు ఎంపికయ్యారని తెలిపారు. అలాగే కడప జిల్లా మైలవరంలో బాలుర విభాగంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో సత్తా చాటి గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ కు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలతో ఎంపికైన విద్యార్థులను అందుకు కృషి చేసిన కోర్టులను ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లాను డ్రగ్-ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి.

**..నంద్యాల జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ సమన్వయ కమిటీ సమావేశం**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 30:**జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, ఆదేశాల మేరకు 30.06.026 న సాయంత్రము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఎస్. ఖాదర్ బాషా అధ్యక్షతన జిల్లా స్థాయి నాకోడ్ సమావేశం నిర్వహించబడింది.సమావేశంలో ఎక్సైజ్, పోలీసు, విద్య, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, ఉద్యానవనం, అటవీ, రైల్వే, రవాణా, మహిళా మరియు శిశు సంక్షేమం, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేసి, 20262029 మూడు సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడం, ప్రతి శనివారం డ్రగ్-ఫ్రీ ప్రతిజ్ఞ, నెలవారీ అవగాహన కార్యక్రమాలు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని , అన్ని విద్యా సంస్థల చుట్టూ 500 మీటర్ల పరిధిని "మాదకద్రవ్య రహిత ప్రాంతం"గా ప్రకటించి, దీనిని కఠినంగా అమలు చేయాలని సూచించారు. డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించిన వారికి కౌన్సెలింగ్ అందించి అవసరమైతే డీ-అడిక్షన్ & పునరావాస కేంద్రాలకు పంపించి వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని సూచించారు..విద్యాసంస్థలు, హాస్టళ్లు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు, నిఘా మరింత పెంచడంతో పాటు, అలవాటుగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పిట్ ఎండీపీ, 1988 కింద చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎక్సైజ్, రైల్వే, రవాణా శాఖలతో సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాలను బలోపేతం చేయడం, అలాగే శికారిపేట, సిద్ధాపురం, ఆలేబాద్ తండా, చెంచు కాలనీలు వంటి సున్నిత ప్రాంతాల్లో అవగాహన, జీవనోపాధి మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలు డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై ఈగల్ ఏం లేదు టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అలాగే ప్రతి శాఖ ఒక సంవత్సరం కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నెలవారీ పురోగతి నివేదికలు సమర్పించాలని , అన్ని శాఖలు సమన్వయంతో సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు నిర్దేశించిన కార్యాచరణను ఖచ్చితంగా అమలు చేయాలని అదనపు ఎస్పీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# రాష్ట్రంలో ఖనిజ నిల్వల గుర్తింపునకు మినరల్ మ్యాపింగ్

**ఖనిజ సంపదపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్.. ఆదాయం పెంపే లక్ష్యంగా కీలక ఆదేశాలు**

**ఖనిజాలకు రాష్ట్రంలోనే విలువ జోడింపు ద్వారా ఆదాయం పెంచడంపై ప్రత్యేక దృష్టి**

**అరుదైన ఖనిజాల వెలికితీతకు క్లస్టర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన**

**టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా పర్యవేక్షించాలని స్పష్టం**



**అమరావతి, జూన్ 30,ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అపారమైన ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు సమగ్రమైన 'మినరల్ మ్యాపింగ్' చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేవలం ముడి ఖనిజాలను వెలికితీయడమే కాకుండా, వాటికి రాష్ట్రంలోనే విలువ జోడించే (వాల్యూ యాడిషన్) ప్రక్రియలను ప్రోత్సహించడం ద్వారా గరిష్ఠ ప్రయోజనం పొందాలని స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "దేశంలోని కొన్ని రాష్ట్రాలు కేవలం ఖనిజాల ద్వారా వచ్చే ఆదాయంతోనే రెవెన్యూ మిగులు సాధిస్తున్నాయి. మన రాష్ట్రంలోనూ ఖనిజ సంపదకు మార్కెట్ క్యాపిటలైజేషన్ ద్వారా విస్తృత అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీఎండీసీ ద్వారా ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలి. దీనిపై నిపుణులతో అధ్యయనం చేయించి, ఒక పటిష్టమైన విధానాన్ని రూపొందించాలి" అని అన్నారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా వంటి ఖనిజాలకు ఇక్కడే విలువ జోడింపు ప్రక్రియలు జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్, అణు ఇంధనం వంటి వ్యూహాత్మక రంగాల్లో కీలకంగా ఉపయోగపడే అరుదైన భూ ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్స్)పై సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏపీ, ఒడిశా, కేరళ రాష్ట్రాల్లో లభ్యమయ్యే ఈ ఖనిజాల కోసం ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ వంటి అత్యంత విలువైన ఖనిజాల నిల్వలను కచ్చితంగా అంచనా వేయాలన్నారు.

అలాగే, రాష్ట్రంలోని జొన్నగిరి, చిత్తూరు జిల్లా చిగురుగుంట ప్రాంతాల్లో ఉన్న బంగారం నిల్వలపై మరింత లోతుగా అధ్యయనం చేసి, ఇతర బ్లాకుల్లోనూ అన్వేషణ జరపాలని గనుల శాఖకు సూచించారు. రాష్ట్రంలో మొత్తం 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్, ఇతర విలువైన ఖనిజాలను గుర్తించినట్లు అధికారులు ఈ సమావేశంలో సీఎంకు వివరించారు.

ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఇసుక విధానంలో పారదర్శకతకు, అక్రమాలకు తావులేకుండా చూడటానికి టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. "ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్ల ఆదాయాన్ని వదులుకుని ఇసుకను ఉచితంగా అందిస్తోంది. ఇది దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే" అని స్పష్టం చేశారు.

ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు, శాటిలైట్ చిత్రాల ద్వారా నిరంతర నిఘా, ఇసుక రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం సమకూరేలా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రెండేళ్ల కాలంలో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం: టీజీ భరత్

**అమరావతి, జూన్ 30,ఆంధ్ర ప్రగతి**



ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పారిశ్రామిక అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత వేగంగా అడుగులు వేస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. గత రెండేళ్ల కాలంలోనే రాష్ట్రం సుమారు రూ.20 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో విజయవంతమైందని, ఇందులో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (రాఫ్రాదీ) ఆమోదించిన ప్రాజెక్టుల విలువ రూ.11.77 లక్షల కోట్లుగా ఉందన్నారు.

ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 10.32 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మొత్తం పెట్టుబడుల్లో ఏపీ వాటా 24.3 శాతానికి చేరుకుందని, పారిశ్రామిక అనుమతులను వేగంగా ఇస్తూ రాష్ట్రం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మంత్రి వివరించారు.రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, స్పేస్ అండ్ డ్రోన్ సిటీ, స్టీల్ ప్లాంట్లు వంటి అత్యాధునిక రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. యువతను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం 'ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త' అనే వినూత్న విధానాన్ని తీసుకొచ్చిందని మంత్రి చెప్పారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతలోని సరికొత్త ఆలోచనలను, ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శ్రీహరికోటను కేంద్రంగా చేసుకుని స్పేస్ సిటీతో పాటు స్పేస్ టూరిజాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా రూ.500 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 'భవ్య' పార్కుల్లో కనీసం 3 నుంచి 4 పార్కులను ఏపీకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని... ఎయిర్‌స్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు పలు అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయని వెల్లడించారు.